
విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230
# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల బుధవారం 11 సెప్టెంబర్ 2024 పేజీలు : 4 వేల : 2.00

## చేనేత కార్మికులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త




**మన వార్త** చేనేత కార్మికులకు సంబంధించిన రూ. 30 కోట్ల రుణాలను మాఫీ చేస్తున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. చేనేత కార్మికులకు పని కల్పించేందుకు రాష్ట్రంలోని స్వయం సహాయ సంఘాల్లోని 63 లక్షల మంది మహిళలకు ఏటా రెండేసి చేనేత చీరలను ఇవ్వనుందని చెప్పారు. త్వరలోనే పనులు అప్పగిస్తామని సీఎం చెప్పారు. ఇవాళ నాంపల్లిలోని లలితకళా తోరణంలో సీఎం రేవంత్ రెడ్డి ఐఐహెచ్టీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన మహనీయుడు కొండా లక్ష్మణ్? బాపూజీ అని అన్నారు. ఆయన పేరుతోనే ఐఐహెచ్టీ(ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ) నెలకొల్పుతున్నట్టు చెప్పారు. ఈ విద్యాసంవత్సరం నుంచే అడ్మిషన్లను ప్రారంభిస్తున్నామని, తాత్కాలికంఆ నాంపల్లిలోని తెలుగు అకాడమీలో క్లాసులు ప్రారంభమవుతాయని అన్నారు. ప్రతి విద్యార్థికీ రూ. 2,500 స్టైఫండ్ ఇస్తామని వివరించారు. తర్వాత ఫ్యూచర్ సిటీలో అత్యాధునిక హంగులతో ఇనిస్టిట్యూట్ భవనం నిర్మించి అక్కడికి షిఫ్ట్ చేస్తామని తెలిపారు. గత పాలకులు ఐఐహెచ్టీని విస్మరించారని అన్నారు. తాను డిప్యూటీ సీఎం వెళ్లి ప్రధానిని, కేంద్ర మంత్రి పీయూష్? గోయల్ ను రిక్వెస్ట్ చేసి ఐఐహెచ్టీని మంజూరు చేయించామని వివరించారు. చాలా మంది విద్యార్థులు డిగ్రీ సర్టిఫికేట్లు తీసుకొని బయటికి వస్తున్నా.. సాంకేతిక నైపుణ్యం లేక పోవడం వల్ల ఉపాధి అవకాశాలు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం చేనేతల విషయంలో ప్రచార ఆర్భాటం తప్ప చేసిందేమీ లేదని అన్నారు. సినీ తళుకు బెళుకులతో ఆర్భాటం చేసినా చేనేత కార్మికుల జీవితాల్లో మార్పులు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత సంఘాలను వీలైనంత త్వరగా నిర్వహించాలని అధికారులను ఈ వేదిక నుంచే ఆదేశిస్తునట్టు సీఎం తెలిపారు. ప్రజా ప్రభుత్వం కులవృత్తులకు సముచిత గౌరవం ఇస్తుందని అన్నారు.. రైతన్న అన్నం పెడితే... నేతన్న ఆత్మగౌరవం ఇస్తారని సీఎం అన్నారు. రైతన్న ఎంత ముఖ్యమో.. నేతన్న కూడా అంతే ముఖ్యమని, నేతన్నల సమస్యలు పరిష్కరించేందుకు మీకు అందుబాటులో ఉంటానని సీఎం చెప్పారు.

## లోన్ యాప్ వేధింపులు
## భరించలేక ఓ వ్యక్తి ఆత్మహత్య




**మన వార్త** పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో లోన్‌యాప్ వేధింపులు భరించలేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండ లం నందిగామకు చెందిన మరిగిద్దె వినోద్ కుమార్(35) కొన్నేండ్ల కింద సిటీకి వచ్చి బోయిన్ పల్లిలో ప్రైవేట్ జాబ్ చేస్తున్నాడు. భార్య మంజూషదేవి, బాబు అఖిరానందన్ (4), పాప నందన(3)తో కలిసి చింతల్ శ్రీరామనగర్ లో ఉంటున్నాడు. ఇటీవల వినోద్ తండ్రి శంకర్‌రావు అనారోగ్యంతో ఉండడంతో దవాఖాన ఖర్చుల కోసం రూ. 4 లక్షల వరకు అప్పు చేశారు. దీనికి తోడు వినోద్ కు మూడు నెలల నుంచి జీతం సక్రమంగా రావడం లేదు. కొద్ది నెలల కింద భార్యకు తెలియకుండానే ఆమె ఫోన్ నుంచి ఓ లోన్ యాప్ లో రుణం తీసుకున్నాడు. ఆ టైంలో భార్య ఫొటోను యాప్?లో అప్?లోడ్? చేసి తర్వాత యాప్ డిలీట్ చేశాడు. నెల నెలా వాయిదాలు కడుతూ వస్తున్నాడు. ఇటీవల కొన్ని వాయిదాలు చెల్లించలేదు. ఈ నెల 8న అతడి పెండ్లి రోజు కావడం, వినాయక చవితి ఉండడంతో యూసుఫ్ గూడలోని సోదరుడి ఇంటికి భార్య, ఇద్దరు పిల్లలను పంపించాడు. లోన్?యాప్? నుంచి కాల్స్ రాగా ఆన్సర్ చేయలేదు. దీంతో లోన్ యాప్ నిర్వాహకులు కుటుంబసభ్యులకు కాల్ చేసి రూ. 2300 కట్టాలని చెప్పారు. అంతటితో ఆగకుండా అతడి భార్య ఫొటోను మార్ఫింగ్? చేసి అతడి ఫ్రెండ్స్, కుటుంబసభ్యులకు పంపారు. దీంతో అతడి బావమరిది లోన్ యాప్ అమౌంట్ చెల్లించాడు. అయినా, మొత్తం డబ్బులను కట్టాలని మరోసారి కాల్స్ చేసి వేధిస్తుండడంతో కలత చెందాడు. సోమవారం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తిరుమలలో మళ్ళీ అందుబాటులో
# భక్తులకు తిలక ధారణ



**మన వార్త** తిరుమలలో భక్తులకు తిలక ధారణ తిరిగి ప్రారంభమైంది. కరోనా సమయంలో తిలక ధారణ కు మంగళం పలికిన టీటీడీ మళ్ళీ అందుబాటులో తెచ్చింది. తిరుమలకు వచ్చే భక్తులకు తిలక ధారణను అప్పట్లో కొవిడ్ దూరం చేసింది. కోవిడ్ మహమ్మారి తగ్గుముఖం పట్టినా తిలకధారణ విషయంపై టీటీడీ పెద్దగా పట్టించుకోలేదు. భక్తుల తిలకధారణ ఏర్పాట్లు చేయలేదు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లో మాత్రం అందుబాటులో తిలకాన్నిపెట్టి టీటీడీ కంపల్సరీ చేయలేదు. అయితే ఇప్పుడు టీటీడీ గత నాలుగు సంవత్సరాలుగా నిలిచిపోయిన తిలక ధారణ కార్యక్రమాన్ని పునఃప్రారంభించింది. తిరుమల శ్రీవారి దర్శించుకునేందుకు వచ్చే ప్రతి భక్తుడు తిలకధారణ ధరించేలా చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగానే వెంకన్న భక్తులకు తిలక ధారణ కార్యక్రమాన్ని టీటీడీ ఈవో శ్యామల రావు ప్రారంభించారు. తిరుమల ఏటీసీ సర్కిల్ వద్ద ఈవోకు, భక్తులకు శ్రీవారి సేవకులు తిలక ధారణ చేశారు. తిరుమలలో భక్తులకు తిలక ధారణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఈఓ సంతోషం వ్యక్తం చేయగా శ్రీవారి సేవకులు తిలక ధారణ విధులు నిర్వహించనున్నారు. తిరుమలలోని ఏటిసి, సుపథం, శ్రీ వరాహస్వామి ఆలయం, కళ్యాణకట్ట, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ 1, 2 ల వద్ద నిరంతరాయంగా భక్తులకు తిలక ధారణ చేయనున్నారు. తిరుమలలో కనిపించే ప్రతి భక్తుడికి తిలక ధారణ చేసేలా శ్రీవారి సేవకులకు బాధ్యత అప్పజెప్పారు. ఇక తిలక ధారణ ప్రారంభ కార్యక్రమంలో ఈఓ తోపాటు టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈఓ వీరబ్రహ్మం, సివిఎస్ఓ శ్రీధర్ పాల్గొన్నారు.

# బీసీ కులగుణనపై
## తెలంగాణ హై కోర్టు కీలక ఆదేశాలు




**మన వార్త** బీసీ కులగుణనపై తెలంగాణ హై కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. మూడు నెలల్లో కులగణన ప్రాసెస్ కంప్లీట్ చేసి నివేదిక సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హై కోర్టు ఆదేశించింది. కాగా, రాష్ట్రంలో బీసీ కులగణన చేపట్టాలంటూ బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ హై కోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్?ను ఇవాళ (సెప్టెంబర్ 10) చీఫ్ జస్టిస్ బెంచ్ విచారణ చేపట్టగా.. పిటిషనర్ తరఫున నాగుల అడ్వకేట్ శ్రీనివాస్ యాదవ్ వాదనలు వినిపించారు. అనంతరం మూడు నెలల్లో బీసీ కుల గణన చేసి.. నివేదిక సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ ఈ పిటిషన్?పై విచారణను ముగించింది హైకోర్టు. కాగా, రాష్ట్రంలో బీసీ కుల గణన చేపట్టేందుకు ప్రభుత్వం సైతం కసరత్తు చేస్తోంది. బీసీ కుల గణన తర్వాతే లోకల్ బాడీ ఎలక్షన్స్?కు పోవాలని భావిస్తోన్న సర్కార్.. ఇందుకు అనుగుణంగా ఇటీవల స్టేట్ బీసీ కమిషన్ నూతన చైర్మన్, సభ్యులను అపాయింట్ చేసింది. కుల గణన పూర్తి అయిన తర్వాతే స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోన్న తరుణంలో.. మూడు నెలల్లో క్యాస్ట్ సెన్సెస్ కంప్లీట్ చేయాలని హై కోర్టు ఆదేశించడం గమనార్హం.

## తగ్గిన నీటి ప్రవాహం భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు



**మన వార్త** పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గామాత ఆలయానికి జలదిగ్బంధం వీడింది. 9 రోజులుగా అమ్మవారి ఆలయం జలదిగ్బంధంలోనే ఉన్న సంగతి విధితమే. సింగూరు నుంచి దిగువకు నీటిని వదలడం తో పాటు పటాన్ చెరువు సమీపంలోని నక్క వాగు నీరు కూడా చేరడంతో మంజీరాలో వరద ప్రవాహం పెరిగిన సంగతి తెలిసిందే. దీంతో వనదుర్గా ప్రాజెక్టు పూర్తిగా నిండి దిగువకు నీరు ప్రవహించింది. ప్రాజెక్టు పై నుంచి గంగమ్మ పరవళ్ళు తొక్కుతూ వనదుర్గామాత ప్రధాన ఆలయం ముందున్న ఏడు పాయల్లో ఒకటైన నదీ పాయ ఉధృతంగా ప్రవహించడంతో అమ్మవారి ఆలయాన్ని తాత్కాలికంగా మూసివేసి రాజగోపురంలో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. మంగళవారం నీటి ప్రవాహం తగ్గడంతో ఆలయంలోని చెత్తా చెదారాన్ని శుభ్రం చేసి ఉదయం నుంచి అమ్మవారి దర్శనాన్ని పున: ప్రారంభించినట్లు ఆలయ అర్చకులు, అధికారులు తెలిపారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## జమ్మికుంట స్టేషన్ వద్ద దక్షిణ్ ఎక్స్‌ప్రెస్
## రైలు ఆగేలా చూడండి



**మన వార్త** కరీంనగర్-హసన్‌పర్తి కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టు పూర్తి నివేదిక (డీపీఆర్) సిద్ధమైనందున నిర్మాణ పనులకు అనుమతి ఇవ్వాలని కేంద్ర మంత్రి బండి సంజయ్..రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరారు. ఈ మేరకు ఢిల్లీలో రైల్వే మంత్రిని కలిసి బండి సంజయ్ లేఖ ఇచ్చారు. ఈ సందర్భంగా బండి సంజయ్ లేఖలో..కరీంనగర్ నుండి హసన్‌పర్తి వరకు 61.8 కి.మీల మేరకు నిర్మించే కొత్త రైల్వే లైన్‌కు రూ. 1415 కోట్లు వ్యయం అవుతుంది. ఈ మేరకు డీపీఆర్ కూడా సిద్ధమైందని తెలిపారు. రైల్వే బోర్డులో ఈ అంశం పెండింగ్‌లో ఉందని, తక్షణమే ఆమోదం తెలపాలని కోరారు. కొత్త రైల్వే లైన్ నిర్మాణం పూర్తయితే కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని, కరీంనగర్-వరంగల్ మధ్య వాణిజ్య కనెక్టివిటీ పెరిగి ఆర్థిక వృద్ధికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. దీంతోపాటు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఉప్పల్ రైల్వే స్టేషన్‌ను అప్ గ్రేడ్ చేయాలని, జమ్మికుంట స్టేషన్ వద్ద దక్షిణ్ ఎక్స్‌ప్రెస్ రైలు ఆగేలా అధికారులను ఆదేశించాలని కోరుతూ మరో లేఖ అందజేశారు. ఉప్పల్ స్టేషన్ అప్ గ్రేడ్‌లో భాగంగా ప్లాట్ ఫాం, రైల్వే స్టేషన్ భవనాన్ని ఆధునీకరించాలని, కొత్త రైల్వే సేవలను ప్రవేశపెట్టాలని కోరారు. ప్రయాణీకుల రాకపోకలకు సంబంధించిన సౌకర్యాలను మెరుగుపర్చాలని, పార్కింగ్‌ను విస్తరించాలన్నారు. అలాగే, సోలార్ ప్యానల్స్‌ను కూడా అమర్చాలని, టిక్కెట్ కౌంటర్, లగేజీ నిర్వహణ వ్యవస్థను మెరుగుపర్చాలని లేఖలో పేర్కొన్నారు. ప్రజలకు ఎంతో మేలు కలిగించే ఉప్పల్ రైల్వే స్టేషన్ ఆధునీకరణకు సంబంధించి నిధులను వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## సిపిఐ పట్టణ శాఖ కార్యదర్శి కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా కార్యదర్శి



-ఎస్.కె షబ్బీర్ పాషా

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 10( మన వార్తా ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలో 23వ వార్డు సిపిఐ శాఖ కార్యదర్శి ఎలిసెట్టి వేణు అనారోగ్య కారణముల ఆయన నివాసము నందు మృతి చెందారు. వేణు మరణ వార్త తెలుసుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా వేణు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వేణు భౌతికకాయంపై పార్టీ జెండాను కప్పి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గెద్దాడ నగేష్, యూసుఫ్, బత్తుల సురేష్, నేరెళ్ల రమేష్ ఏటీసీ నాయకులు సోమయ్య,పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ జీవితం ఆదర్శం...



**మహబూబ్ నగర్. సెప్టెంబర్ 10. (మన వార్త ప్రతినిధి )**

చాకలి ఐలమ్మ జీవితం మనకు ఆదర్శం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా ఇవాళ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీ లో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూ పోరాటానికి నాంది పలికిన వీరవనిత, తెలంగాణ పౌరుషానికి ప్రతీక చాకలి ఐలమ్మ అని, భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన వీర మాత చాకలి ఐలమ్మ అని ఆయన అన్నారు. చాకలి ఐలమ్మ లాంటి మహనీయుల చరిత్ర భావితరాలకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీమతి ఇందిర, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, లక్ష్మణ్ యాదవ్, కౌన్సిలర్లు రాషెద్ ఖాన్, పాషా, తిరుమల వెంకటేష్, సయ్యద్ మోసిన్, బుద్దారం సుధాకర్ రెడ్డి, సిజె బెనహర్, నవనీత, మల్లు నర్సింహ్మారెడ్డి, రాములు యాదవ్, ఆజ్మత్ ఆలి, ఎల్లంగారి భరత్ కుమార్, ఎల్లంగారి పురుషోత్తం, బెజ్జుగం రాఘవేంధర్, శివశంకర్, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## దోషులను శిక్షించాలని ఆదేశించిన ఎమ్మెల్యే నాయిని



**హన్మకొండ సెప్టెంబర్ 10(మనవార్త ప్రతినిధి కోడెపాక శ్రీకాంత్):**హనుమకొండ జిల్లా ఎంజీఎం దవాఖానలో సుమలత అనే ఉద్యోగిని పై నిన్న జరిగిన ఘటనకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పందించారు. ఇలాంటి ఘనటన పునరావృతం కాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సుమలత పై దాడి చేసిన రాజమ్మ అనే మహిళ గతంలో ఎంజీఎంలో విధులు నిర్వహించినప్పటికి తనపై ఉన్న అభియోగల పట్ల విధులనుంచి తొలగించడం జరిగిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఇలాటి ఘటనలను ఉపేక్షించేది లేదు అని నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.భవిష్యత్ మళ్ళీ వైద్యుల పట్ల కానీ, వైద్య సిబ్బంది పట్ల కానీ ఎవరైనా ఇలాంటి ఘటనలకు పాల్పడితే రౌడీ షీట్ కేసు నమోదు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

## తెలంగాణ పోరాట అస్తిత్వం చాకలి ఐలమ్మ



**-శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్...**

**హన్మకొండ సెప్టెంబర్ 10(మనవార్త ప్రతినిధి కోడెపాక శ్రీకాంత్):**బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజనీకాంత్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు.తెలంగాణ రైతాంగ పోరాట యోధురాలుపీడిత వర్గాల ప్రతీక.అన్యాయాన్ని ఎదురించిన వీరవనిత.భూ స్వాములు, పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయురాలు.కేసీఆర్ హయాంలో నాటి తెలంగాణ ప్రభుత్వం మహనీయులను గుర్తించింది, జయంతులను, వర్ధంతులను అధికారికంగా నిర్వహించింది.మన అస్తిత్వానికి మనం ఇచ్చే సముచిత గౌరవం అంటే ఐలమ్మ విగ్రహాలను ప్రతిష్టించడం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమానికి, ఉద్యమ చరిత్ర విశ్వ వ్యాప్తం అయ్యింది ఆయన పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, సోదా కిరణ్, బుద్దె వెంకన్న, రామ్మూర్తి మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ పోరాట స్ఫూర్తిని చాటిచెప్పిన వీరనారి చాకలి ఐలమ్మ



**-మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్**

**-ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్**

**గజ్వేల్ సెప్టెంబర్ 10(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని వీరనారి చాకలి ఐలమ్మ చాటి చెప్పినట్లు గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడారు. దళిత, పీడిత అన్నగారినవర్గాల కోసం అగ్రవర్ణాలతో పోరాటం చేసిన మహనీయురాలు చాకలి ఐలమ్మ కాగా, ఆమె పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా దొరలు, అగ్రకులాల పెత్తనంపై పోరాటం చేసిన ఆమె వారి గుండెల్లో నిద్రపోయినట్లు స్పష్టం చేశారు. రైతాంగ పోరాట విప్లవాన్ని రగిలించిన చాకలి ఐలమ్మ జీవితం ఆదర్శనీయమని కొనియాడారు. ఆమె పోరాట స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం ఊపిరి పోసుకుందని, చాకలి ఐలమ్మ స్ఫూర్తితో సీఎం రేవంత్ రెడ్డి ఆమె అడుగుజాడల్లో వెళ్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, రజక సంఘం నేతలు శ్రీధర్ రాజయ్య, ఏఎంసీ డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి, నర్సింహారెడ్డి, డాక్టర్ వహీద్, యాదగిరి, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, నేతలు లక్ష్మారెడ్డి, జహీర్, రామచంద్రారెడ్డి, బలరాం, నరేష్, పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి



**కుత్బుల్లాపూర్,సెప్టెంబర్,10,(మన వార్త)**

ఈరోజు 130- సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీలో "గ్లాండ్ ఫార్మా లిమిటెడ్" ఎండి శ్రీనివాస్ సాధు, మేనేజింగ్ ట్రస్టీ కె. రఘురామన్ గార్ల సహాయ సహకారాలతో దాదాపు 6.00 కోట్ల వ్యయంతో నిర్మించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి మరింత మంది దాతలు ముందుకు వచ్చి పాఠశాలను అభివృద్ధి పరిచాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినప్పుడే మా కృషికి మంచి ఫలితం దక్కినట్టవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి హరిశ్చంద్ర, పాఠశాల హెడ్ మాస్టర్ యదగిరి, ఎంఆర్ పి రమేష్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, నాయకులు శివాజీ, రాజ్ కుమార్, కట్టు అశోక్, పందిరి యాదగిరి, గుబ్బల లక్ష్మీ నారాయణ, తారా సింగ్, నరేందర్, తిరుపతి, విజయ్, ఇస్మాయిల్, శ్యామల, దేవి, మంగ తదితరులు పాల్గొన్నారు.


## పంట నాది మధ్యలో నీ పెత్తనం ఏంది అంటూ పెత్తందారీ వ్యవస్థను ప్రశ్నించిన వీర వనిత చాకలి ఐలమ్మ



**కుత్బుల్లాపూర్,సెప్టెంబర్,10,(మన వార్త)**

ఈరోజు 129- సూరారం డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ లో నిర్వహించిన చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ భూమి నాది,పంట నాది... మధ్యలో నీ పెత్తనం ఏంది అంటూ ....పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అనునిత్యం తెలంగాణ ప్రజలకు స్ఫూర్తిని నింపిన మహనీయురాలు చాకలి ఐలమ్మ అని అన్నారు.ఈ కార్యక్రమంలో సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, పాక్స్ డైరెక్టర్ పరిషే శ్రీనివాస్ యాదవ్, సూరారం డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్దిక్, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్,ఇబ్రహీం, శ్రీనివాస్, వెంకటేష్, చెట్ల వెంకటేష్, చిన్న చౌదరి, బాబీ చౌదరి, నవీన్, శ్రీ మడేల ప్రజా రజక సేవా సంఘం అధ్యక్షులు చంద్రం, ప్రధాన కార్యదర్శి మణికొండ శంకర్, సంఘం సభ్యులు అంజయ్య, లక్ష్మమ్మ, వెంకటమ్మ, మంగ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కుల గణన పై హైకోర్టు కీలక ఆదేశాలు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 10( మన వార్తా ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం తెలంగాణలో బీసీ కులగణన త్వరగా జరిగేలా చూడాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ.హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్ పై ధర్మసం విచారణ జరిపింది. పిటిషనర్ తరఫు వాదనలు వినిపించారు నాగుల శ్రీనివాస్ యాదవ్. ఈ క్రమంలో పిటిషనర్ వాదనలకు సానుకూలంగా స్పందించిన ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వానికి కీలక ఆదేశాలు ఇచ్చింది. మూడు నెలల్లో బీసీ కుల గణన చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆ నివేదికను కోర్టుకు సమర్పించాలని కోరింది.సర్పంచ్ ఎన్నికలు ఎప్పుడనే తెలంగాణలో ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనేదే దానిపై చర్చ జోరుగా జరుగుతోంది. ఇప్పటికే సర్పంచుల పదవి కాలం ముగిసిన ఇంకా ఎన్నికలకు సంబంధించిన ఎలాంటి అప్డేట్ ను ప్రభుత్వం ప్రకటించలేదు. కాగా కులగణన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరపనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తో సహా పలువురు కీలక నేతలు ఇప్పటికే ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. అయితే, స్థానిక సంస్థలు ఎన్నికలు వెంటనే జరపాలని ప్రభుత్వాన్ని ప్రతిపక్షాల నుంచి ప్రభుత్వానికి ఒత్తిడి వస్తోంది. అయితే, దసరా తరువాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. తాజాగా హైకోర్టు కూడా బీసీ కులగణనపై ఆదేశాలు ఇవ్వడంతో దీనిపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.గ్యారెంటీలతో కాంగ్రెస్‌కు ముప్పు.కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలు తలనొప్పిగా మారాయనే చెప్పాలి. ఇందుకు ప్రధాన కారణం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో స్థానికంగా కాంగ్రెస్ కు వ్యతిరేకత మొదలైంది. సెప్టెంబర్ నెలలో సగంలోకి వచ్చిన ఇంకా రైతు భరోసా (రైతు బంధు) నిధులను ఇంకా విడుదల చేయకపోవడంతో రైతుల్లో అసహనం వ్యక్తం అవుతోంది. అలాగే రైతు రుణమాఫీ జరిగిందని కాంగ్రెస్ చెప్పుకున్నారు..వాస్తవానికి వస్తే గ్రామాల్లో సగం మందికి కూడా రుణమాఫీ జరగలేదనే చర్చ జరుగుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వ్యతిరేకతతో ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికకు వెళ్తే పెద్ద దెబ్బ తగిలేలా కనిపిస్తోందని కాంగ్రెస్ అధిష్టానానికి నేతలు చెబుతున్నట్లు పార్టీ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.

## కమ్యూనిస్టు ఐలమ్మ స్ఫూర్తితో ప్రజాపోరాటాలు ఉధృతంగాకొనసాగించాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 11( మన వార్తా ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని దొరలు, దేశ్‌ముఖ్‌లు, రజాకార్లను గడగడలాడిరచిన వీరనారి కమ్యూనిస్టు ఐలమ్మ స్ఫూర్తితో ప్రజాపోరాటాలను ఉధృతంగా కొనసాగించాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు కమ్యూనిస్టు శ్రేణులకు పిలుపునిచ్చారు. బి.సి. హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో మఖ్దూంభవన్, రాజ్‌బహదూర్‌గౌర్ హాల్‌లో సిపిఐ రాష్ట్ర సహాయక కార్యదర్శి ఎన్.బాలమల్లేష్ అధ్యక్షతన కమ్యూనిస్టు ఐలమ్మ 39వ వర్ధంతి సభలో చాడ వెంకటరెడ్డి, కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రసంగించారు. వారు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తికోసం కుల, మతాలకు అతీతంగా ప్రజలు సాగించిన తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించి హిందూ ముస్లిం ఐక్యతను దెబ్బతీసేందుకు బిజెపి ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. నిజాం ప్రభువు హైదరాబాద్ సంస్థానంలో రజాకార్లు, దొరలు, జాగిరిదార్లు, పేదలు, బడుగుబలహీనవర్గాలపై దాడులు చేస్తూ క్రూరంగా ప్రవర్తించి ప్రజలను ఘోసపెట్టారని ఈ పరిస్థితులలో విసునూరి రామచంద్రారెడ్డి ఆగడాలను, దౌర్జన్యాలను ఎదురించిన వీరనారి కమ్యూనిస్టు ఐలమ్మ సాయుధ పోరాటాన్ని నడిపిందన్నారు. బాన్‌చెన్ కాల్మొక్త దొర అనే వారితో బందూకులు పట్టించిన వీరనారి కమ్యూనిస్టు ఐలమ్మ ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని ప్రభుత్వం గుర్తించి అధికారికంగా ఉత్సవాలు జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాటి తరం ఐలమ్మ త్యాగాలు, తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను నేటి తరాలకు తెలియజేయడానికి పాఠ్యపుస్తకాలలో చేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.జి.సాయిల్ గౌడ్, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయనాయక్, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్‌కుమార్, రాష్ట్ర సహాయ కార్యదర్శి కె. సహదేవ్, బికెఎంయు రాష్ట్ర నాయకురాలు కాసోజు మహాలక్ష్మి, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి కృష్ణ, మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.కృష్ణమూర్తి, రచ్చ కిషన్, మహిళా సమాఖ్య మేడ్చల్ జిల్లా నాయకురాలు గిరిజ, హైమావతి, వికరాబాద్ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిట్, మహిళా సమాఖ్య రాష్ట్ర నాయకురాలు సదాలక్ష్మి, మేడ్చల్ జిల్లా సిపిఐ మండల కార్యదర్శులు టి. యాదయ్య గౌడ్, జి.కృష్ణ, పి. శ్రీనివాస్, జంగయ్య, నరేంద్రచారి, అజీజ్ తదితరులు పాల్గొన్నారు

# గణనాథునికి ప్రత్యేక పూజలు



**కుత్బుల్లాపూర్,సెప్టెంబర్,10,(మన వార్త)**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి లోని ఎస్సీ కాలనీ జై భీమ్ యూత్ అసోసియేషన్ వారు నిర్వహించిన వినాయక ఉత్సవాలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మరియు ఎన్ఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా వినాయకుని ప్రత్యేక పూజలో పాల్గొని ప్రజలందరూ ఆయువు ఆరోగ్యాలతో సుఖసంతోషాలతో, స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ వారిపై ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో కమెటీ జీతయ్య,ఎ. బల్ రెడ్డి, కమెటీ కృష్ణ, కర్రే రాజేందర్, అగమ్ శంకర్, శివోలె బాలేష్, ఎమ్ .పెంటయ్య, కృష్ణ, కర్రే నవీన్, గొంగుల నవీన్, కె .మల్లేష్, కె .జితేందర్, కె .శ్రీను మరియు తదితరులు పాల్గొన్నారు.


# గంజాయి వ్యాపారం పై పోలీసుల ఉక్కు పాదం

## 35 లక్షల విలువ గల గంజాయి స్వాధీనం



**జహీరాబాద్, సెప్టెంబర్ 10 ( మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్):** అక్రమ గంజాయి వ్యాపారం పై సంగారెడ్డి జిల్లా పోలీసులు ఉక్కుపాదం మోపారు. జహీరాబాద్ సబ్ డివిజన్ పోలీసులు, టాస్క్ ఫోర్స్ అధికారుల సంయుక్త ఆపరేషన్ లో 140 కిలోల నిషేధిత ఎండు గంజాయిని స్వాదీనం చేసుకుని, మహీంద్ర బొలేరో మ్యాక్స్ పికప్ వాహనం, రెండు సెల్ ఫోన్ లు, నాలుగు సిమ్ కార్డులు సీజ్ చేసి, ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ కుమార్ చిరాగ్ పల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పలు వివరాలు వెల్లడించారు. ఈ నెల 9వ తారీకు సోమవారం సాయంత్రం 5 గంటల సమయంలో చిరాగ్ పల్లి ఎస్ఐ రాజేందర్ రెడ్డి, తన సిబ్బంది మరియు సిసియస్ సిబ్బందితో కలిసి చిరాగ్ పల్లి పోలీసు స్టేషన్ పరిధిలో గల ఆనంద్ దాబా ముందు జాతీయ రహదారి 65 పై వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా, హైదరాబాద్ వైపు నుండి అనుమానాస్పదంగా వస్తున్న తెల్ల రంగు మహీంద్ర బోలిరో పికప్ వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. ట్రాలి పై బ్లూ కలర్ పాలిథిన్ కవర్ కప్పి ఉన్న వాహనాన్ని ఆపి, అందులో ఉన్న ఇద్దరు వ్యక్తులను కిందకు దించి, వివరాలు తెలుసుకొనగా ఆ ఇద్దరు వ్యక్తుల పేర్లు లఖన్, సిద్దిరామ్ అని తెలిపారు. బోలెరో వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయగా ట్రాలీలో చెక్కల కింద ఉన్న 140 కిలోల ఎండు గంజాయి ప్యాకెట్స్ ను గుర్తించి స్వాధీనపరుచుకున్నట్లు ఎస్పీ తెలిపారు. బాల్కి కి చెందిన మల్లుగొండ అనే నేర ప్రవృత్తి గల వ్యక్తి, నిషేదిత ఎండు గంజాయి ఓడిశా రాష్ట్రం మల్కాన్ గిరి నుండి రాహుల్ అనే వ్యక్తి ద్వారా ఎండు గంజాయి సేకరించి, బాల్కి కి చెందిన లఖన్, సిద్దిరామ్, సునీల్, కిరణ్ మరియు మల్లేశ్ నాయక్ ల ద్వారా కార్లలో, బోలెరో వాహనాలలో తీసుకువచ్చి మల్లుగొండ ద్వారా ముంబై, పుణె, లాతూర్ తో పాటు, ఆయా పట్టణాల్లో అమ్ముతామని లఖన్, సిద్దిరామ్ లు తెలిపారన్నారు. పరారీలో ఉన్న మల్గొండ, రాహుల్, కిరణ్, సునిల్ మల్లెశ నాయక్ లను త్వరలో పట్టుకుంటామన్నారు. విలేకరుల సమావేశంలో జహీరాబాద్ డిఎస్పీ రామ్ మోహన్ రెడ్డి, సిఐ శివలింగం, ఎస్బి, స్పెషల్ బ్రాంచ్, సీసీఎస్ ఇన్స్పెక్టర్లు, చిరాగ్ పల్లి ఎస్ఐ కె రాజేందర్ రెడ్డి, సీసీఎస్ ఎస్ఐ లు, హెడ్ కానిస్టేబుల్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ సంఘం జిల్లా నాయకుల ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మకు ఘన నివాళి




**గజ్వేల్ సెప్టెంబర్ 10(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మంగళవారం సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ లో కాంగ్రెస్ నాయకుడు బీసీ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కొమ్ము ఉమేష్ యాదవ్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొమ్ము ఉ మేష్ యాదవ్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాట పటిమ, తెగువతనంతో అలుపెరుగని పోరాటం చేశారని అన్నారు, తెలంగాణ ఉద్యమకారిణి, వీరవనిత అని, తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి అని ,చాకలి ఐలమ్మ లాంటి పోరాట పటిమ నేటి సమాజానికి స్ఫూర్తి దాయకం అని అన్నారు ,ఈ కార్యక్రమంలో గజ్వేల్ మండల యాదవ సంఘం అధ్యక్షుడు కన్నా యాదవ్, మర్కుక్ మండల రజక సంఘం నాయకుడు ఎర్రబాగు రఘుపతి,దొమ్మాట కనకయ్య రజక, గౌడ సంఘం నాయకుడు మామిడి సురేష్ గౌడ్,నాయకులు అన్నోజి శ్రీనివాస చారి, హరికృష్ణ గౌడ్, ఉపేందర్ గౌడ్, కొంగళ్ళ వేణు, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో గణనాథుని కి ప్రత్యేక పూజలు



**వేములవాడ, సెప్టెంబర్ 10 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద బీఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి , యాదగిరి ప్రసాద్ రావు,కౌన్సిలర్ గోలి మహేష్,మాజీ కౌన్సిలర్ గన్నమనేని రామా రావు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కమలాకర్ రెడ్డి, నియోజక వర్గ యూత్ ఇంచార్జి ఈర్ల పెల్లి రాజు, వెంగళ శ్రీకాంత్ గౌడ్, వాసాల శ్రీనివాస్, మైలారపు రాము,ప్రేమ్ చారీ, శేఖర్, మహేష్,పిల్లి శ్రీనివాస్, విజయ్ యాదవ్,కాసర్ల శ్రీనివాస్ తదితరులు.

## గణేష్ ఆరోగ్యం కోసం చేయిచేయి కలిపి మనవంతు సహకారం అందిద్దాం



**వేములవాడ సెప్టెంబర్ 10 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
చందుర్తికి చెందిన గొల్లపల్లి గణేష్ అనే వ్యక్తి రెండు కిడ్నీలు చెడిపోయి దిక్కు తోచని స్థితిలో వున్నాడు. గణేష్ మెరుగైన వైద్యానికి ఇప్పటికే సోషల్ మీడియాలో చూసి దాతలు మానవతా దృక్పథంతో ఎంతో మంది స్పందించి దాదాపు 5 లక్షల వరకు విరాళాల రూపంలో అందించారని, ఇంకా చాలా డబ్బు వైద్యం కోసం ఖర్చు అవుతుందని, దాతలు స్పందించి నాకొడుకుకు ప్రాణాభిక్ష పెట్టాలని కోరుతూ తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. దాతలు మానవతా దృక్పథంతో స్పందించి గణేష్ ఆరోగ్యం కోసం చేయిచేయి కలిపి మనవంతు సహకారం అందిద్దాం. విరాళాలు అందించే దాతలు పై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఫోన్ పే నం. 89855 88060కు గాని గూగూల్ పే నం.92469 39388 నంబర్లకు అందిస్తే ట్రస్టు ద్వారా కొంత కలిపి మనం తోడుగా నిలుద్దాం.

# చిట్యాల,చాకలి ఐలమ్మ వర్ధంతి..



**–ఘననివాళులు అర్పించిన బీఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి...**
**వేములవాడ, సెప్టెంబర్ 10 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ పట్టణంలో జరిగిన, చిట్యాల(చాకలి )ఐలమ్మ,వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో, వారి విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, కౌన్సిలర్ సిరిగిరి చందు, ప్రసాద్ రావు,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బాల్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, నరాల దేవేందర్,జిల్లా రజక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మైలారపు రాము, మాజీ సర్పంచ్ తిరుపతి,రూరల్ మండల అధ్యక్షులు మొగిలి అంజయ్య, ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దేవయ్య,ఉపాధ్యక్షులు నేరెళ్ల నర్సయ్య, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ దేవయ్య, మహేందర్ యాదవ్, ప్రేమ్ చారీ, లిక్కిడి మహేందర్,కర్లశేఖర్,రాజేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా వేదికగా దాతల 5 లక్షల సహాయం



**చందుర్తి సెప్టెంబర్ 10 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
జర్నలిస్ట్ లు అంటే ప్రజలు, ప్రభుత్వం మధ్య వారధిగా ఉండి ప్రజా సమస్యల పరిష్కారమే కాకుండా నిరుపేదల కష్టసుఖాల్లో కుడా తోడుగా ఉంటామంటూ ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నారు చందుర్తి మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ అజీమ్. గత కొన్ని సంవత్సరాలుగా వేములవాడ నియోజకవర్గనికి విలేకరిగా, చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ గా, సీనియర్ క్రీడాకారుడిగా సుపరిచితులైన అజీమ్ ఇప్పటికే ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు, దాతల సహాయంతో ఆర్థిక సహాయకారాలు చేస్తూ ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నారు. చందుర్తికి చెందిన గోళ్ళపల్లి గణేష్ అనే వ్యక్తి రెండు కిడ్నీలు చెడిపోయి దిక్కు తోచని స్థితిలో ఉండగా విషయాన్ని తెలుసుకున్న అజీమ్ చలించిపోయారు. వెంటనే సోషల్ మీడియా వేదికగా గణేష్ ఆర్థిక పరిస్థితులతో పాటు ప్రస్తుత అనారోగ్య పరిస్థితిని పోస్ట్ చేశారు. ఇది చూసిన చందుర్తి తో పాటు అనేక గ్రామాల ప్రజలు, దాతలు, గల్ఫ్ కార్మికులు, వివిధ కుల సంఘాలు వెల్లువల స్పందించి ఆర్థిక సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. ఇప్పటివరకు దాతల ద్వారా గణేష్ కు 5 లక్షల సహాయం అందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇది కేవలం అజీమ్ కృషి, శ్రమ, పట్టుదలే కారణమని ఆయనే లేకుంటే తమకు సహాయం చేయడానికి దాతలు కూడా ముందుకు వచ్చే వారు కాదని తమ పరిస్థితి ఎవరికి తెలియక పోయేదని గణేష్ కుటుంబం తల్లడిల్లీ పోయింది. గతంలో కూడా గ్రామానికి చెందిన కొంతమంది అనారోగ్యన బారిన పడితే సోషల్ మీడియా వేదికగా లక్షల రూపాయలను వారి వైద్యానికి అందించారు. జర్నలిస్టు అజీమ్ అంటే సామాజిక సేవతో పాటు యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు అనేక కార్యక్రమాలను గతంలో చేపట్టారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు క్రీడా దుస్తులు, కిట్లు అందిస్తూ, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఎన్నో కార్యక్రమాలను నిర్వహించారు.

## జనాభా దమాషా ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో యస్.సి.ల వర్గీకరణ అమలు చేయాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 10 (మన వార్త ప్రతినిధి)**
ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ కర్యాలయంలోని కలెక్టర్ క్యాబిన్ లో జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి పాటిల్ గారిని మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదుగు.జోగారావు, మాదిగ జే.ఏ.సి.వ్యవస్థాపకులు డా.పిడమర్తి.రవి గారి పిలుపు మేరకు కలిసి యస్.సి.వర్గీకరణను జిల్లా యూనిట్ తీసుకొని,జనాభా దమాషా ప్రకారం,యస్.సి.వర్గీకరణను తెలంగాణ రాష్ట్రం చేయాలని వినతిపత్రం ఇచ్చినారు.కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించి,ప్రభుత్వం దృష్టికి మీ వినతిని తీసుకొని పోతామని తెలిపినారు.వినతిపత్రం ఇచ్చిన వారిలో గ్రేటర్ హైదరాబాద్ ఆర్టిసిమాదిగ ఉద్యోగుల జే.ఏ.సి.అధ్యక్షులు ఇస్రం.నరసింహారావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్టిసిమాదిగ ఉద్యోగుల జే.ఏ.సి.జిల్లా అధ్యక్షులు జున్ను.రవి మరియు స్టూడెంట్ వింగ్ నాయకులు వేల్పుల.ముఖేష్ తదితరులు పాలుగున్నారు.

## మధ్య మానేరు జలాశయంలో వెంటనే ప్రభుత్వం ద్వారా చేప పిల్లలను విడుదల చేయాలి



**–వేములవాడ బిజెపి పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు ప్రకటన విడుదల.....**
**వేములవాడ సెప్టెంబర్ 10 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
శ్రీ రాజరాజేశ్వర మధ్యమనేరు జలాశయంలో గతంలో గత ప్రభుత్వం వర్షాకాలం ప్రారంభం లోనే మత్యకారుల జీవనోపాధి కోసం మిశ్రమ చేపల పెంపకం చేపట్టేది గత ప్రభుత్వం చేపల పెంపకం కోసం మిశ్రమ చేపల పెంపకం ద్వారా దాదాపుగా 30 లక్షల చేప పిల్లలు ప్రతి సంవత్సరం మధ్య మానేరు జలాశయంలో వదిలింది. దీని ద్వారా మధ్య మానేరులో ముంపుకు గురైన 13 గ్రామాల తో పాటు వేములవాడ సిరిసిల్ల మత్స్యకారులు గత ఐదు సంవత్సరాలుగా పూర్తిగా మధ్యమనేరుపై ఆధారపడి చేపల వేట ద్వారా ఉపాధి పొందుతున్నారు. ఈ చేపల వేటలో దాదాపుగా 5000 మందికి మత్స్యకారులకు ఉపాధి కలుగుతుంది కానీ ఈ ప్రభుత్వం ఏర్పడి దాదాపుగా పది నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఈ ప్రభుత్వం మధ్యమానేరులో చేపల పెంపకం చేపట్టకపోవడం చాలా బాధాకరమైన సంఘటన వెంటనే ఈ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా ప్రభుత్వ యంత్రాంగం మధ్య మానేరులో చేప పిల్లల పెంపకం చేపట్టి చేపల వేట ద్వారా ఉపాధి పొందుతున్న 13 గ్రామాలు రెండు మున్సిపాలిటీల మత్య కారులను వెంటనే ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ వేములవాడ పక్షాన ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నమని పట్టణ బిజెపి అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు ప్రకటనలో పేర్కొన్నారు..

# అభయ యాప్ పై ఆటో డ్రైవర్లకు అవగాహన



**గజ్వేల్ సెప్టెంబర్ 10(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఉన్న ఆటో డ్రైవర్లకు ఓనర్లకు అభయ యాప్ గురించి పోలీస్ స్టేషన్ ఆవరణలో కల్పించడం జరిగింది. ప్రతి ఆటో డ్రైవర్లు స్టిక్కర్స్ వేసుకోవాలని స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో సిఐ సైదా సంప్రదించి. ఆర్ సి. ఫొటోస్ డ్రైవింగ్ లైసెన్స్ . ఆధార్ కార్డు.సమర్పిస్తే క్యూఆర్ కోడ్ సంబంధించి మేమే రూపొందిస్తామని ప్రతి ఒక్క ఆటో డ్రైవర్. ఓనర్ ఈ విధానాన్ని తప్పక పాటించాలని మై సేఫ్ ఆటో అంటే మితో పాటు ఆటోలో ప్రయాణం చేస్తున్నవారు కూడా క్షేమంగా ఉండేటట్టు ఈ యొక్క యాప్ నిర్మించబడుతుంది కాబట్టి డ్రైవర్లు అందరూ దీనిని పాటించాలని గజ్వేల్ సిఐ సైదా కోరారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మండలంలోని ఆటో డ్రైవర్లు ఓనర్లు పాల్గొన్నారు.

## గణనాధుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఏనుగు మనోహర్ రెడ్డి..



**వేములవాడ, సెప్టెంబర్ 10 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద బీఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని దర్శించుకుని, అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి , యాదగిరి ప్రసాద్ రావు, సెస్ మాజీ డైరెక్టర్ రామతీర్థపు రాజు, కౌన్సిలర్ సిరిగిరి చందు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు రామారావు, ముద్రకోల వెంకన్న,మాజీ సర్పంచులు ఏశ తిరుపతి, మల్లారం తిరుపతి,నరాల దేవేందర్, వెంగల శ్రీకాంత్ గౌడ్, దేవయ్య, లిక్కిడి మహేందర్, మొగిలి అంజయ్య, నర్సయ్య, మైలారపు రాము,పిల్లి శ్రీనివాస్, కర్ల శేఖర్, కాసర్ల శ్రీనివాస్,నరేష్,విష్ణు,ప్రేమ్ చారీ, వాసాల శ్రీనివాస్,మహేష్ తదితరులు.

## సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్....




**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 10 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
మంగళవారం రోజున సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసి స్టేషన్ పరిసరాలను, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివారలు, రికార్డ్ లు, స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని,,ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నడుస్తున్నాయని అడిగి తెలుసుకొని డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలన్నారు.స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటు పై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత సూచించారు.సిరిసిల్ల పట్టణ పరిధిలో గణేశ్ ఉత్సవాలు ప్రజలు శాంతియుతంగా వాతావరణంలో జరిగేలా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని,గణేష్ మండపాలను అధికారులు, సిబ్బంది తరచు సందర్శిచాలని,మండపాల నిర్వహకులకు సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే చిన్న స్పీకర్లను వినియోగించుకోవలని,మండపాల్లో,శోభాయాత్ర సమయంలో డిజే ఏర్పాటుకు అనుమతి లేదని వివరించి చెప్పాలని ఆదేశించారు.ఎస్పీ వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ కృష్ణ సిబ్బంది ఉన్నారు.

# దోమ మండల కేంద్రంలో సిపిఎం మహాసభ



**వికారాబాద్ జిల్లా .దోమ మండలం . సెప్టెంబర్ 10 (మన వార్త ప్రతినిధి) :** సిపిఎం దోమ శాఖ మహాసభ సందర్భంగా దోమ మండల కేంద్రంలో సిపిఎం జెండా ఆవిష్కరణ సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటయ్య ఎగురావెయ్యడం జరిగింది. అనంతరం మండల కేంద్రంలో శాఖ మహాసభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య, బుస్స చంద్రయ్య మాట్లాడుతూ. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి సిపిఎం మహాసభలు గ్రామ శాఖ నుండి ఆల్ ఇండియా కమిటీ వరకు మహాసభలు నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా నేడు దోమ మండల శాఖ మహాసభలు నిర్వహించాము. ఈ మహాసభ లో మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై, ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ మేరకు అమలవుతున్నాయో, ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతుంగా, ప్రజా వ్యతిరేక విధానాలపై భవిష్యత్తులో ప్రజలను చైతన్యం చేసే ప్రభుత్వంపై చేసే ఉద్యమాల పోరాటాలపై చర్చించడం జరిగింది. భవిష్యత్తులో మండలంలో సిపిఎం పార్టీ బలోపేతానికి నా అవకాశాలపై కూడా ప్రణాళికలు పొందించడం జరిగింది. మండలంలో ఇప్పటికీ అర్హులైన రైతులకు 2 లక్షల రుణమాఫీ కానీ రైతులు అనేకమంది ఉన్నారు వారందరికీ వెంటనే రుణమాఫీ చేయాలని. ప్రభుత్వము ఆరు గ్యారెంటీలలో వెంటనే సక్రమంగా అమలు చేయాలని. అధిక వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం ఎకరాకు 20వేల రూపాయలు ఇవ్వాలని, ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, ఇంటి స్థలాలు, గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే అర్హులైన వారికి పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎహ్. సత్యయ్య,మహిపాల్ రెడ్డి,రఘురామ్,సత్యయ్య, చెన్నారెడ్డి,మొగులయ్య,వెంకటయ్య, ప్రభు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి



**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 10, ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ వర్ధంతి ని బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్‌హౌఖీమ్యా నాయక్ హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు. ఇక్కడ సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రమేష్, రాజేశ్వర్, బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజ మనోహర్, ఆయా శాఖల జిల్లా అధికారులు, రజక సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలి



**కోనరావుపేట, సెప్టెంబర్ 10, ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ విద్యాలయంలో విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలని కలెక్టర్ సందీవ్ కుమార్ ఝా ఆదేశించారు.మంగళవారం కోనరావుపేట మండలం మర్రిమడ్ల గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, విద్యాలయ ఆవరణ, తరగతి గదులు, కిచెన్, తదితర వాటిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.బాలుర, బాలికల డార్మేటరి , తరగతి గదుల్లో ఏమైనా ఇబ్బందులు, సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. భోజన సదుపాయం, తరగతులు ఎలా బోధిస్తున్నారు అనే వివరాలను ఆరా తీశారు. టాయిలెట్లు తక్కువగా ఉన్నాయని వెంటనే రెండు టాయిలెట్లు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని ఎంపీడీఓను ఆదేశించారు. గ్రామం నుండి విద్యాలయం వరకు రోడ్ సరిగా లేదని రోడ్డు నిర్మించడానికి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు తరగతులు బోధిస్తున్న తీరును పరిశీలించారు. అన్ని సబ్జెక్టులలో విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించేలా పాఠాలు బోధించాలని ఆదేశించారు. ఇక్కడ జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, తదితరులు ఉన్నారు. తదనంతరం నిమ్మపల్లి గ్రామంలో చేపడుతున్న బ్రిడ్జి మరమ్మత్తు పనులను కలెక్టర్ పరిశీలించారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు గడువులోగా సాయం అందాలి



**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర 10 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
రోడ్డు ప్రమాద బాధితులకు గడువులోగా సాయం అందాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. హిట్ అండ్ రన్ అంశంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం ఎస్పీ అఖిల్ మహాజన్, ఆయా శాఖల అధికారులతో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాద బాధితులు, వారి కుటుంబ సభ్యులకు నిర్ణయించిన గడువులోగా రెవెన్యూ, పోలీస్ అధికారుల నివేదిక ప్రకారం పరిహారం ఇవ్వాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబానికి రూ. రెండు లక్షలు, గాయపడిన వారికి రూ. 50 వేల పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ, పోలీస్ అధికారులు కోర్టు గైడెన్స్ ప్రకారం కేసుల విచారణ పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రమేష్, రాజేశ్వర్, డీఎం హెచ్ఓ వసంత రావు, డీటీఓ లక్ష్మణ్, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఘన్ శ్యామ్ ఓజా తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలలో క్యాంటీన్ ప్రారంభోత్సవంలో కలెక్టర్



**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 10,( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
ఇందిరా మహిళాశక్తితో పథకంతో మహిళలు ఆర్థికంగా ప్రగతి పథానికి దోహదపడుతుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. ఇందిరా మహిళాశక్తి పథకంలో భాగంగా సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని మెడికల్ కళాశాలలో తంగళ్ళ పల్లికి చెందిన మార్కండేయ మహిళా సమాఖ్యకు రూ. మూడు లక్షల రుణం మంజూరు కాగా,ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్ ను ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించగా ముఖ్య అతిథిగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. మహిళలు కలిసికట్టుగా స్థానిక ఆహార పదార్థాలు నాణ్యతతో అందజేయాలని సూచించారు. పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఆర్థికంగా ప్రగతి సాధించి మిగితా సంఘాలకు ఆదర్శంగా నిలువాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మి నారాయణ.

# చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘననివాళులు...



**శంకరపట్నం,సెప్టెంబర్ 10(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి (చిట్యాల) ఐలమ్మ 39వ వర్ధంతిని పురస్కరించుకొని శంకరపట్నం మండల కేంద్రంలో చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళులు అర్పించారు. మండల రజక సంఘం అధ్యక్షులు తాడిచెర్ల తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పంచాయతీ అధికారి కాసగోని ప్రభాకర్,పర్యవేక్షకులు రాజేందర్ రెడ్డి లు హాజరై రజక సంఘం నాయకులతో కలిసి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు మాట్లాడుతూ.. భూ పోరాటానికి నాంది పలికిన వీరవనిత,తెలంగాణ పౌరుషానికి ప్రతీక అని భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఆమె పోరాట స్ఫూర్తిని స్మరించుకొని ఆమె ఆశయాలను కొనసాగించాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి దుర్శెట్టి నర్సయ్య,నియోజకవర్గ అధ్యక్షులు నాంపల్లి శంకరయ్య, బీసీ సంఘం మండల అధ్యక్షుడు బొంగోని అభిలాష్,బి,సి నాయకులు బొంగోని శ్రావణ్,రజక సంఘం మండల ప్రధాన కార్యదర్శి కల్లెపెల్లి క్రాంతికుమార్, కోశాధికారి రాసమల్ల శ్రీనివాస్ ఉపాధ్యక్షులు కల్లెపెల్లి కిరణ్ , గౌరవ అధ్యక్షులు దండు కొమురయ్య,కల్లెపల్లి రాజయ్య, ప్రచార కార్యదర్శి నేరెల్ల సంతోష్,ముఖ్య సలహాదారులు నాంపల్లి వెంకటేష్, సహాయ కార్యదర్శి పావురాల సదానందం,చిర్ర సంపత్,నాయకులు దండు సాయిలు, రాచర్ల వెంకటేశం, దండు చిరు సాయి కుమార్, కాల్వ తిరుపతి, రాచర్ల బుచ్చయ్య, తదితరులు ఉన్నారు.

# ఊరుకు పదిమంది తయారు కండి



**-ప్రక్షాళన దిశగా ముదిరాజ్ మహాసభ అడుగులు**
**-రాజ్యాధికారం ఎలా రాదో చూద్దాం**
**-పేరు చివరన ఓటర్ లిస్టులో ముదిరాజ్ పెట్టుకోండి**
**-స్థానిక సంస్థల ఎన్నికల తోనే రాజ్యాధికారానికి నాంది**

**మహబూబ్నగర్ . సెప్టెంబర్ 10. (మన వార్తా ప్రతినిధి ):** గతంలో జరిగిందేదో జరిగిపోయింది.ప్రస్తుతం నడుస్తున్న ట్రెండ్ కు అనుగుణంగా మన ఆలోచన విధానం మారాలి.చైతన్య ఉంది. ఐక్యత ఉంది.నమ్మకమే రావడం లేదు. అందుకోసం ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కమిటీ ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తుందని, ఊరుకు పదిమంది చైతన్యవంతులను తయారు చేయాలని, రాజ్యాధికారం ఎలా రాదో చూద్దామని ముదిరాజ్ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కాళికాంబ కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన ముదిరాజ్ మహాసభ పార్లమెంటు ముదిరాజ్ ముఖ్య నాయకుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మారుతున్న కాలానుగుణంగా సంఘం నిర్మాణంలోనూ మార్పులు రావాల్సిన అవసరం ఉందన్నారు. ముదిరాజుల ఆలోచనలు, సోషల్ మీడియా పోకడలు అంచనా వేసి అందుకు అనుగుణంగా సంఘం నిర్మాణం తో పాటు ముదిరాజుల హక్కుల సాధన, ఆర్థిక చైతన్యం, రాజ్యాధికారం వంటి అంశాలపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. రాజకీయ పార్టీలు ముఖ్యం కాదని, అంతిమంగా కులమే ముఖ్యమని అన్నారు. ముదిరాజుల్లో చైతన్యం, ఐక్యత ఉన్నప్పటికీ రాజ్యాధికారానికి దూరమైపోయి రాజకీయ పార్టీల ఉచ్చులో పడడంతో కులానికి జరుగుతున్న అన్యాయం, దీన్ని అధిగమించేందుకు ఎలా ముందుకు పోవాలనే దానిపై తీవ్రంగా అన్వేషించడం జరిగిందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోను ప్రస్తుతం తెలంగాణలోనూ అతి తక్కువ జనాభా ఉన్న కులమే 40 కి పైగా అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకుంటూ చట్టసభల్లో అడుగుపెడుతున్నారని అన్నారు. మారుతున్న జనరేషన్ ఆలోచన విధానాలకు అనుగుణంగా సంఘం ఆలోచనలు కూడా మారాలనే పంతాలో అన్ని జిల్లాల్లో సమావేశాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# మానసిక ఒత్తిడి, మానసిక సమస్యలతో బాధపడేవారుకు ఉచిత వైద్య సేవలు పొందాలి



**-మనోధైర్యంతో ముందుకు వెళ్లాలి**
**-ఆత్మహత్యల నివారణ దినం పోస్టర్ ఆవిష్కరణలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 10, ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
మానసిక ఒత్తిడి, మానసిక సమస్యలతో బాధపడేవారు మనోధైర్యంతో ముందుకు వెళ్లాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. ఆత్మహత్యల నివారణ దినం సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో టోల్ ఫ్రీ నెంబర్ 14416 పోస్టర్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, డీఎంహెచ్ఓ వసంతరావు తో కలిసి మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ర్యాలీలు నిర్వహించి ఆత్మ హత్యల నివారణ గురించి అవగాహన కల్పించాలని, యువత, విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.మానసిక సమస్యలకు చికిత్స తీసుకునే కంటే వీటిని దాచి పెట్టేందుకు చాలా మంది ప్రయత్నిస్తారని, ఈహో సమస్యపై మాట్లాడేందుకు చాలా మంది ఇష్టపడరని వివరించారు.జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రుల్లో మానసిక కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని, చికిత్స పూర్తిగా ఉచితముగా అందిస్తామని, వారియొక్క వివరాలు గోప్యముగా ఉంటాయని స్పష్టం చేశారు. ఆత్మహత్యలను అడ్డుకోవడంలో టెలీమానాస్ (టోల్ ఫ్రీ నెంబర్ 14416)సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ సేవలను ప్రజలు వియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. వైద్యులహో సూచన మేరకు సూచించిన మోతాదులో మందులు వాడితే ఆత్మ హత్యలు నివారించ బడుతాయని అన్నారు, సమాజం, చుట్టూ ప్రక్కల వారు ఆత్మ న్యూనత భావనతో ఉన్న వారికి చేయూత ఇవ్వాలని, అవగాహనతో మెలగాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా మానసిక వైద్య నిపుణులు ప్రవీణ్ కుమార్, డాక్టర్ నయీమా జహ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడికి కలెక్టర్ సన్మానం



**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 10 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
కుసుమ రామయ్య బాలుర ఉన్నత పాఠశాల సిరిసిల్లలో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ టీచర్ గా పనిచేస్తున్న పాకాల శంకర్ గౌడ్ రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు స్వీకరించిన సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అభినందించారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లో మంత్రుల నుంచి పాకాల శంకర్ గౌడ్ అవార్డు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ ను కలువగా, టీచర్ ను కలెక్టర్ సన్మానించి, ఆయన విద్యార్థులకు అందిస్తున్న సేవలను ప్రశంసించారు. సైన్స్ పై ప్రయోగాలుసైన్సు ఉపాధ్యాయుడుగా ప్రయోగాలు విద్యార్థులతో చేపిస్తూ సైన్స్ ఎగ్జిబిషన్లో, ఇన్స్పైర్ అవార్డులలో, అటల్ టింకరింగ్ లాబ్ నిర్వాహనలో అత్యున్నత ప్రతిభ కనబరిచారు. తను గైడ్ టీచర్ గా తయారు చేసిన పవర్ లూమ్ క్లాత్ ఫోల్డింగ్ మిషన్ 2022-23 సంవత్సరానికి ఇన్స్పైర్ మానాక్ జాతీయస్థాయి ప్రదర్శనకు ఎంపికై పలువురు మనల్ని పొందింది.ఈ నెలలో డిల్లీ ప్రదర్శనలో పాల్గొననుంది. గతంలో మూడు సార్లు ఇన్స్పైర్ మానక్ రాష్ట్ర స్థాయికి ,%జీచీమీూ% సైన్స్ ఎగ్జిబిషన్ లో రెండు సార్లు రాష్ట్ర స్థాయికి తను గైడ్ టీచర్ గా ప్రాజెక్ట్ లు ఎంపిక అయ్యాయి. విద్యార్థి పరిపూర్ణుడుగా రూపొందాలంటే అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని ఉద్దేశంతో సహ పాఠ్య కార్యక్రమాలు, బోధనలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తూ ప్రశంసలందుకున్నారు. టీచర్ శంకర్ గౌడ్ ను పలువురు అభినందించారు.

## జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్ సాధించిన కిడ్స్ కాన్వెంట్ స్కూల్ విద్యార్థి ఉప్పుల పవన్ రాజ్



**వేములవాడ సెప్టెంబర్ 10 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

వేములవాడ కిడ్స్ కాన్వెంట్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్న ఉప్పుల పవన్ రాజ్ జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్ సాధించాడు కరాటే లో అతి చిన్న వయసులోఅనేకమెడల్స్ సాధించాడు ,జాతీయస్థాయికరాటే ఛాంపియన్షిప్ పోటీలలో పవన్ రాజ్ పాల్గొనడం జరిగింది వీటిని గుర్తించి ఉప్పుల పవన్ రాజ్ కు జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇవ్వడం జరిగింది.అతి చిన్న వయసులో జీనియస్ బుక్ ఆఫ్ రికార్డు సాధించడం గొప్ప విషయం అని కరస్పాండెంట్ నరాల దేవేందర్, ప్రిన్సిపాల్ ధరక్షన్ వసూఫియా అభినందించారు ఉప్పుల పవన్ రాజును కిడ్స్ కాన్వెంట్ స్కూల్ టీచర్స్ అందరూ అభినందించారు.

## టీపీసీసీ అధ్యక్షులు గా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్



**,గంభీరావుపేటసెప్టెంబర్10మన వార్త ప్రతినిధి**

ఆయన నివాసం లో రాష్ట్ర గౌడ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ రావు గౌడ్, రాష్ట్ర గౌడ సంఘం కార్య నిర్వాహక అధ్యక్షులు, రాష్ట్ర గౌడ హాస్టల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, పులి లక్ష్మీపతి గౌడ్, రాష్ట్ర కల్లు గీతా కార్మిక సంఘం అధ్యక్షులు కామారెడ్డి హన్మాండ్లు గౌడ్, %ు%. బిక్షపతి గౌడ్, గంభీరావుపేట గౌడ సంఘం అధ్యక్షులు బంగ్లా రాజుగౌడ్, సాయబుగారి లక్ష్మణ్ గౌడ్, గోపగారి లక్ష్మి నారాయణ గౌడ్, తాళ్ల బాలగౌడ్ లు కలిసి ఘనంగా సన్మానం చేయడం జరిగింది...

## జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ ఉపాధ్యాయులకు తగిన సూచనలు



**గంభీరావుపేట సెప్టెంబర్ 10 మన వార్త ప్రతినిధి**

విద్యా ప్రాంగణంలో ఉన్న ఉన్నత పాఠశాలలను సందర్శించి పదవ తరగతి విద్యార్థులను పరిశీలించి ఉపాధ్యాయులకు తగిన సూచనలు చేశారు 100% ఫలితాలను రాబట్టాలని ఉ ద్బోధించారు డీఈఓ గారి వెంట జెండర్ ఈక్విటీ కోఆర్డినేటర్ శ్రీమతి పద్మజ మరియు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రమా మేడం గారు, బుస లక్ష్మణ్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే



**జహీరాబాద్, సెప్టెంబర్ 10 ( మన వార్త ప్రతినిధి తూ అశోక్ కుమార్):** జహీరాబాద్ నియోజకవర్గం నాల్కల్ మండలం లో పర్యటించి వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను ఎమ్మెల్యే మాణిక్ రావు పరిశీలించారు. న్యాల్కల్ మండలంలోని రఘువపూర్, చాల్కి, చీకుర్తి గ్రామాలలో శాసన సభ్యులు కోనింటి మాణిక్ , డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, జహీరాబాద్ వ్యవసాయ ఎడి బిక్షపతి, ఏవో లతో కలిసి పంట పొలాలకు వెళ్లి రైతులతో మాట్లాడారు. ఈ సదర్భంగా ఎమ్మెల్యే, మాట్లాడుతూ వర్షాల వలన రైతులకు చేతికి వచ్చిన పంటలు కంది, పెసరి, మొక్కజొన్న చెరుకు, అల్లం పంటలు నీట మునిగాయని అన్నారు. ప్రభుత్వం నుండి ఇప్పటి ఎంపీ గాని, జిల్లా ఇంచార్జి మినిస్టర్ గాని ఏ ఒక్క అధికారి కానీ, రైతుల పంట పొలాలను సందర్శించిన పాపాన పోలేదని అన్నారు. తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎప్పుడు మాట్లాడిన మాది రైతు ప్రభుత్వమని, వాళ్ళకి ఎల్లాంటి కష్టం వచ్చిన, నష్టం వచ్చిన రైతులకు ఎల్లప్పుడు అండగా మా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని మాటల తూటలు చెప్పడం తప్ప, ఇప్పటి వరకు రైతులకు ఏ ఒక్క లాభం చేయలేదని అన్నారు. ఇప్పటికైనా జిల్లా ఇంచార్జి మినిస్టర్ వచ్చి రైతులతో మాట్లాడి వారి పంట్ట నష్టానికి వెంటనే నష్ట పరిహారీం ఇచ్చి రైతులకు న్యాయం చేయాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రవీందర్, సుధాకర్ రెడ్డి, భూమ్ రెడ్డి, మొహమ్మద్ అలి, అశోక్ యాదవ్, కైరాత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పోరాట సా యుధ పోరాట యోధురలు చాకలి ఐలమ్మ వర్ధంతి



**హన్మకొండ సెప్టెంబర్ 10(మనవార్తప్రతినిధి కోడెపకాశ్రీకాంత్):**హన్మకొండ జిల్లా దామెర గ్రామంలో రజక సంఘం కమిటీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని. దామెర రజక కమిటీ అధ్యక్షుడు మాదారపు రతన్ కుమార్ అధ్యక్షతన వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు రతన్ కుమార్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరవనిత, ధైర్యశాలి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని గుర్తు చేశారు. కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే కార్యక్రమానికి హాజరైన కుల పెద్దలు, గ్రామస్తులు చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమం అనంతరం అరటి పండ్లు పంపిణీ చేయడం జరిగింది .

## అన్నదానం మహాదానం నాయిని యాదగిరి



**గజ్వేల్ సెప్టెంబర్ 10(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

అన్నదానం మహాదానమని పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి అన్నారు మంగళవారం గజ్వేల్ అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద ఆర్యవైశ్య నాయకుడు గంగిశెట్టి పవన్ కుమారుడు వచన్ పుట్టినరోజు సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పులిహోర పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి మాట్లాడుతూ అన్నదానం మహాదానమని అన్నదాన కార్యక్రమంలో ముందు వరుసలో ఆర్యవైశ్యులు ఉంటారని ప్రతి మంగళవారం పులిహోర పంపిణీ చేయడం గొప్ప విషయం అని గంగిశెట్టి వచన్ పుట్టినరోజు సందర్భంగా ఒక మంచి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు , గత ప్రభుత్వాలు ఆర్యవైశ్యులను ఓటు బ్యాంకు గానే చూశాయని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆర్యవైశ్యులకు ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ కే దక్కిందని, కాంగ్రెస్ పార్టీ ద్వారానే అన్ని వర్గాలకు మేలు కలుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో కొండపోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్, మహాసభ సేవాదళ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు మల్యాల భద్రయ్య, ఆర్యవైశ్య యువ నాయకుడు నోముల మహేందర్, బెలిదే సంతోష్, మహంకాళి ప్రసాద్, వెంకటేశం, లక్ష్మణ్, గంగిశెట్టి పవన్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 21న హైద్రాబాద్లో రాష్ట్ర స్థాయి తెలంగాణ విలీన దినోత్సవ సభ సిపిఐ జిల్లా కార్యదర్శి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 11( మన వార్తా ప్రతినిధి )**

కొత్తగూడెం నిజాం రాజుకు వ్యతిరేకంగా ప్రజలను పోరాటాల వైపు నడిపించి తెలంగాణకు విముక్తి కలిగించి విశాల భారతంలో విలీనం చేసిన నాటి కమ్యూనిస్టు పోరాట యోధులు, అమరవీరులను స్మరించుకుంటూ సెప్టెంబర్ 11 నుంచి 17వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషా పార్టీ, ప్రజా సంఘాల శ్రేణులకు పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ నుంచి మంగళవారం గూగుల్ మీట్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా సమితి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ నిజాం రాచరిక పాలనలో వెట్టిచాకిరి, అంటరానితనం, నిరక్షరాస్యత, నిరుద్యోగం, కటిక దారిద్ర్యం హైద్రాబాద్ రాష్ట్ర ప్రజలను వెంటాడుతున్న తరుణంలో కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో ఆంధ్ర మహాసభ సంఘటిత ఉద్యమాలకు పిలుపునిచ్చి నిజాం రాచరిక వ్యస్థను కూల్చివేయడం జరిగిందన్నారు. ఈ మహోద్యమంలో ఎందరో కమ్యూనిస్టులు, ఉద్యమకారులు నేలకొరిగారని వారి త్యాగాలను నేటితరానికి వివరించాల్సిన అవసరం ఉ ఒదన్నారు. నాడు రైతాంగ పోరాటంలో పంచిన భూముల్లో నేడు మాజీ సీఎం కేసీఆర్ మూడో వంతు కూడా పంచలేదని విమర్శించారు. కొంత మంది అవకాశవాదులు పోరాటాన్ని తామే చేసినట్లుగా చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. సాయుధ పోరాటానికి తామే వారసులమంటూ బిజెపి నాయకులు రాజకీయంగా లబ్దిపొందేందుకు ప్రయత్నిస్తున్నారని, తెలంగాణ విముక్తికోసం త్యాగాలు చేసిందేవరో ప్రజలకు తెలుసన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఈ నెల 11 నుంచి 17వరకు గ్రామ గ్రామాన ఉత్సవాలు నిర్వహించి సభలు, సమావేశాలు, జెండావిష్కరణ కార్యక్రమాలు చేపట్టి నాటి కమ్యూనిస్టుల స్ఫూర్తిని చాటాలని, సెప్టెంబర్ 21న హైద్రాబాద్లో జరిగే తెలంగాణ విలీన దినోత్సవ సభకు జిల్లా నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

## ఆర్టికల్ 341 ప్రకారం ఎస్సీ వర్గీకరణ చెల్లదు



**గంభీరావుపేటసెప్టెంబర్ 10మన వార్త ప్రతినిధి**

సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉంది. సుప్రీం తీర్పు మాలలకు అన్యాయం చేస్తుంది. ఆర్టికల్ 341 ఎస్సీ వర్గీకరణ. చెల్లదని ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉందని. 59 షెడ్యూల్ కులాల వారిని విభజించి మాలలకు అన్యాయం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టికల్ 341 ప్రకారం షెడ్యూల్ కులాలను ఎక్కడ విభజించాలని లేదని. సుప్రీం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఇచ్చిన తీర్పును రద్దు చేయాలని దోసల చంద్రం డిమాండ్ చేశారు. రాజ్యాంగంలోని 341 క్రింద పేర్కొన్న షెడ్యూల్ కులాల జాబితాను మార్చడానికి కేంద్ర ,రాష్ట్ర, ప్రభుత్వాలకు అధికారం లేదని క్లాస్ వన్ క్రింద పేర్కొన్న ఎస్సీ కులాల జాబితాను పార్లమెంటు మాత్రమే సవరించగలదని. ఆర్టికల్ 341 ప్రకారం కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రపతి కూడా అధికారం లేదని ఆయన తెలియజేశారు. ఉప కులాలు రాజ్యాధికారం వైపు అడుగులు పడుతున్న నేపథ్యంలో దళితులు ఎక్కడ అధికారం చేపడతారో అని దళితుల ఐక్యత చూసి ఓర్వలేక అధికార వ్యామోహంతో ఉన్న కొన్ని అగ్రకుల మనువాదుల కుట్రతో అన్నదమ్ములుగా కలిసి ఉన్న దళితులను విడదీసి రాగా ద్వేషాలు రెచ్చగొట్టీ ఉసిగొలిపే ప్రయత్నాలు జరుగుతున్నాయని దళితులు మేల్కో వలసిన అవసరం ఉందని అన్నారు. రాజ్యాంగ రూప కర్త బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళితులకు ఇచ్చిన హక్కులను కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు కాలరాస్తున్నయని మండిపడ్డారు. ఈ దేశానికి భారతదేశానికి దిశ దశ నిర్దేశించిన మహనీయుడు రచించిన రాజ్యాంగాన్ని. మార్చే, కుట్ర ,చేస్తున్నారని దళితులు గమనించాలని. ఈ క్రమంలోనే ఎస్సీల రిజర్వేషన్ తొలగించే భాగమే ఈ వర్గీకరణ అని కొన్ని రాజకీయ పార్టీలు దళితులను కొన్ని వర్గాలను పావులుగా వాడుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## 24 గంటల్లో దొంగతనం కేసును చేధించిన వేములవాడ రూరల్ పోలీసులు




**వేములవాడ సెప్టెంబర్ 10 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ.వేములవాడ రూరల్ మండలం మల్లారం గ్రామం రాజానగర్ కి చెందిన శ్రీరాముల శ్రీనివాస్ తన ఇంటి పునరుద్ధరణలో భాగంగాతన ఇంటికి కలర్ వేయడానికి వేములవాడ కు చెందిన ఇద్దరు వ్యక్తులు నందెల్లి అనిల్ కుమార్, సయ్యద్ అఫ్రోజ్ లను కలసి కలర్ వేయడానికి ఒప్పదం చేసుకొని గత నెలరోజులు గా ఇంటికి కలర్ వేస్తుండగా తేదీ 8-09-2024 రోజు శ్రీనివాస్ తన భార్య కలిసి బెజ్జంకి వెళ్లి వచ్చేసరికి ఇంటిలో వున్న హ్యాండ్ బ్యాగ్ కనిపించలేదు. అనుమానంతో ఇల్లు అంత వెతకగా బ్యాగ్ కనిపించలేదు, బ్యాగ్ లో 25 గ్రాముల బంగారం ఎవరో గుర్తు తెలియని దొంగలు ఎత్తుకెళ్ళినట్టుగా గుర్తించి వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా కేసు నమోదు చేసివేములవాడ రూరల్ సి.ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో, ఎస్.ఐ మారుతి, సిబ్బంది తో టీమ్ ఏర్పాటు చేసి దర్యాప్తు చేయగా ఇంటికి కొద్దీ దూరంలో బ్యాగ్ కనిపించగా అట్టి బ్యాగ్ పై కలర్ మరకలు ఉండగా ఇల్లుకు కలర్ వేయడానికి వచ్చిన ఇద్దరు వ్యక్తులను రాజనగర్ వద్ద అదుపులోకి తీసుకొని విచారించగా అట్టి దొంగతనం తామే చేసినట్టుగా ఒప్పుకోగా వారి వద్ద నుండి 25గ్రాముల బంగారం సీజ్ చేసి వారిని ఈ రోజు రిమాండ్ కి తరలించడం జరిగింది తెలిపారు. 24 గంటల్లో దొంగతనం కేసును చేధించిన వేములవాడ రూరల్ సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ మారుతి, సిబ్బంది తిరుపతి, శంకర్, యాకూబ్, రాజశేఖర్, వెంకటేష్ లను ఏఎస్పీ అభినందించారు.

## పేదలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**-లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**



**హసన్ పర్తి సెప్టెంబర్ 10(మనవార్తప్రతినిధి కోడెపకాశ్రీకాంత్):**పేదలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.మంగళవారం హసన్ పర్తి మండల కేంద్రంలోని ఎర్రగట్టు గుట్ట ఫంక్షన్ హాల్ నందు హసన్ పర్తి మండల పరిధిలోని పలు గ్రామాలలోని లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదిముభారక్,సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల వరకు ఉన్న రుణాలను ప్రభుత్వం మాఫీ చేసిందన్నారు.అలాగే మీకు ఏ సమస్య ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ నెంబర్ కి కాల్ చేసి మీ సమస్యను మాకు తెలియజేస్తే సత్వరమే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే తెలియజేయడం జరిగింది.రుణమాఫీ కానీ రైతులు ఎవరు అధైర్య పడవద్దని,ప్రతిపక్షాలు చెప్పే చెప్పుడు మాటలు పట్టించుకోవద్దని, మీకు ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకుని వస్తే సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హసన్ పర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రామంచ దయాకర్,కార్పొరేటర్ రజిత,తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్,మెరుగు రాజేష్ కాంగ్రెస్ నాయకులు కనపర్తి కిరణ్, నేదునూరి సునీల్,ఎర్ర ప్రకాష్, సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్.పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



**కుత్బుల్లాపూర్,సెప్టెంబర్,10,(మన వార్త)**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం పరిధిలోని శ్రీరామ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ బి.ఆర్.ఎస్ పార్టీ ప్రెసిడెంట్ మరియాదా మహేష్ ,వైస్ ప్రెసిడెంట్ ఎండి అహ్మద్, క్యాషియర్ ఎస్కె ఖాజా, అడ్వైజర్ రమేష్ గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరడం జరిగింది .ఈ కార్యక్రమంలో 125 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి .లాయక్, అజయ్, గఫ్ఫార్, సయెద్ .షబీర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి ..



**కరీంనగర్,సెప్టెంబర్10( మన వార్త ప్రతినిధి):** చాకలి ఐలమ్మ పోరాటాల వీరనారి ఆమె ఉద్యమాలను ఆమె ధైర్యాన్ని స్ఫూర్తిగా తీసుకొని బీసీలందరూ హక్కుల కోసం పోరాటం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె శి పెద్ది శ్రీధర్ రాజు జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ అన్నారు. బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్ర పటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె శి పెద్ది శ్రీధర్ రాజు జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ మాట్లాడుతూ సాహసంగా అనేక మందిని ఎదిరించి పోరాటాలు చేసి బీసీల ఆత్మస్థైర్యం నింపిన వీర వనిత ఇలాంటి ఉద్యమ నాయకురాలిని ఆదర్శంగా తీసుకోవాలి రాబోయే కరీంనగర్ ,ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల స్థానం లో జరిగే ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బీసీ అభ్యర్థులకు మద్దతు ప్రకటించాలని బీసీ సంఘాల జేఏసీ ఈ సందర్భంగా అన్ని రాజకీయ పార్టీలను కోరడం జరిగింది జనాభాలో 60 శాతం పైగా ఉన్న బీసీ లకు సముచిత స్థానం కల్పించాలి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బీసీలందరూ కూడా ఉద్యమ నాయకురాలి ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు.కరీంనగర్, మెదక్, నిజాంబాద్, అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీలు ఏ రాజకీయ పార్టీ అయినా బీసీలకు మద్దతు ప్రకటిస్తే ఆ రాజకీయ పార్టీకే అందరూ ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బీసీ సంఘాల జేఏసీ పక్షాన కోరుతున్నామని చెప్పారు.60 శాతం ఓట్లు ఉన్నా బీసీలు ఇతరులకు ఎందుకు ఓట్లు వేయాలి అనేది మనం ఆలోచించాలి మన ఓట్లు మనమే వేసుకోవాలని, ఐలమ్మ వర్ధంతి సాక్షిగా మనమందరం ప్రమాణం చేశారు.

## బొజ్జ గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్,సెప్టెంబర్,10,(మన వార్త)** ఈరోజు 128 – చింతల్ డివిజన్ శ్రీనివాస్ నగర్, ఎన్ ఎల్ బి నగర్ లలో ఏర్పాటుచేసిన వినాయక మండపాల వద్ద ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ విఘ్నాధిపతి అయిన వినాయకుడిని పూజించడం ద్వారా చేపట్టే పనుల్లో ఆటంకాలు తొలగడంతోపాటు అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలు కలుగుతాయన్నారు. అనంతరం వినాయక ఉత్సవ నిర్వాహకులు ఎమ్మెల్యే గారిని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మహమ్మద్ రఫీ, మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, నాయకులు మక్సూద్ అలీ, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, నర్సింగ్ రావు, ఆకుల ప్రభాకర్, బస్వ రాజు, ప్రకాష్, ఫెరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలి..

**–మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు.**



**జమ్మికుంట, సెప్టెంబర్ 10( మన వార్త ప్రతినిధి):** చిట్యాల చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత. తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి అని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు అన్నారు.జమ్మికుంట పట్టణంలో చిట్యాల చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలు మండల రజక సంఘం అధ్యక్షుల ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు పురస్కరించుకొని ఆమె విగ్రహానికి రజక సంఘం నాయకులు, పలువురు నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ భూమికోసం భుక్తి కోసం రజాకార్లను ఎదిరించి పోరాడి వీరనారి చాకలి ఐలమ్మ ఆమె వర్ధంతిలు జయంతులు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని అంతేకాకుండా హైదరాబాద్ నడిబొడ్డున ట్యాంక్ బండి పై ఆమె విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు,రజక సంఘం కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపక కాలీలకు ఇంటర్వ్యూలు..



**జమ్మికుంట, సెప్టెంబర్ 10( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024– 25 సంవత్సరానికి గాను తెలుగు, బాటని సైన్స్ సబ్జెక్టుల్లో బోధించుటకు అతిధి అధ్యాపకులు (గెస్ట్ ఫ్యాకల్టీస్ ) నియామకానికి దరఖాస్తులకు ఇంటర్వ్యూలు ఈ నెల 12 న నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ బి రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిర్ణీత గడువులోపు దరఖాస్తులు సమర్పించి అర్హత కలిగిన అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు.

## వినాయకుడి వద్ద 1116 దీపాలతో ఆరాధన..



**జమ్మికుంట, సెప్టెంబర్10( మన వార్త ప్రతినిధి):** గణపతి నవరాత్రి ఉత్సవాలు జమ్మికుంటలో వైభవంగా జరుగుతున్నాయి.గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జమ్మికుంట పాత సిటీ కేబుల్ గల్లీలో నెలకొల్పిన వినాయకుడి వద్ద భక్తులు 1116 దీపాలు వెలిగించి దీపాలతో ఆరాధన చేసి భక్తిని చాటుకున్నారు.

## దొంగతనం కేసులో వ్యక్తి రిమాండ్




**గంభీరావుపేట సెప్టెంబర్ 10 (మనవార్తా ప్రతినిధి)** గంభీరావుపేట మండల కేంద్రంలోని లింగన్నపేట బ్రిడ్జి వద్ద గుర్తుతెలియని వ్యక్తులు మంగళవారం రోజున ఉదయం నాలుగు గంటలకు లింగన్నపేట వాగు బ్రిడ్జి కి సంబంధించిన ఐరన్ రాడ్స్ ని దొంగలు ఎత్తుకెళ్లగ. ఇట్టి దొంగతనం కేసును దర్యాప్తు చేసిన ఎస్సై బి రామ్మోహన్ అట్టి దొంగతనానికి పాల్పడిన నలుగురి వ్యక్తులలో కడమంచి రమేష్ ను పట్టుకొని రిమాండ్ కు తరలించడమైనదని తెలిపినారు మరియు ఇట్టి దొంగతనానికి పాల్పడిన మిగిలిన ముగ్గురు పరారీలో ఉన్నారని, దొంగతనం చేసిన సుమారు రెండు క్వింటాల్ ఐరన్ రాడ్స్ మరియు వాటిని తరలించడానికి ఉపయోగించిన ట్రాలీని సీజ్ చేశామని తెలిపారు.

## టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసే యోచనలో విజయ

**మంచిర్యాల్ ఆగస్ట్ 10 ( మన వార్త ప్రతినిధి )**



మంచిర్యాల జిల్లా కేతనపల్లి మున్సిపాలిటీ 21 వ వార్డు కౌన్సిలర్ పార్వతీ విజయ రాజకీయ పయనం ఎటువైపు అని ఆసక్తిగా చర్చ జరుగుతుంది. గత కొద్దిరోజులుగా ఆమె బిఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలకు అంటి ముట్టనట్టు ఉంటున్నారు. గత నాలుగు సంవత్సరాల క్రితం జరిగినటువంటి ఖ్యాతనపల్లి మున్సిపాలిటీ 21వ వార్డులో సిపిఐ కి కంచుకోటగా ఉన్నటువంటి ప్రాంతంలో ఆమె సునాయాసనంగా విజయం సాధించారు. మొదట ఆమెకు టికెట్ ఇవ్వడానికి బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం నిరాశక్తత వ్యక్తం చేసింది. చివరికి విజయ సరైన అభ్యర్థి భావించి టికెట్లు కేటాయించింది. సిపిఐ పార్టీ కంచుకోటలో బద్దలు కొట్టి మంచి మెజార్టీతో విజయ విజయం సాధించింది. గెలిచిన నాటినుండి అటు టిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి ప్రజా సంక్షేమం కోసం నిరంతరం ఆమె పనిచేస్తూ ముందుకు వెళుతుంది. ఇటీవల జరిగినటువంటి సార్వత్రిక ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ఓటమి పాలు కావడంతో ఆమె తన రాజకీయ భవిష్యత్తు కోసం ఆలోచిస్తున్నట్లు తెలుస్తుంది. 21వ వార్డులలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ప్రజల మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. 1998లో టిడిపి పార్టీలో చేరిన ఆమె ఖ్యాతనపల్లిలో మంచి నాయకురాలుగా గుర్తింపును సాధించింది. మొదట టిడిపి మండల అధ్యక్షురాలుగా పనిచేసిన ఆమె అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సీత శభాష్ అనిపించుకుంది. గతంలో ఖ్యాతనపల్లి పంచాయతీగా ఉన్నప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీగా గెలిచి ఉప సర్పంచ్ గా పనిచేసింది. సంవత్సరకాలం ఇన్చార్జి సర్పంచ్ గా కూడా పనిచేసింది. నిస్వార్థంగా ప్రజాసేవలో కొనసాగిన మహిళ నాయకురాలుగా రామకృష్ణాపూర్ ప్రజల అభిమానం చుర గొంది. ఆపదలో ఉన్న వారికి నేను ఉన్న అంటూ భరోసా కల్పిస్తూ తోచిన విధంగా సహాయ సహకారాలు కూడా అందించడంలో ఆమె ముందు ఉందని పేర్కొంటున్నారు. 2011లో టిఆర్ఎస్ పార్టీలో చేరి పార్టీ అభివృద్ధికి నిత్య కార్యకర్తల పనిచేస్తూ అధిష్టానం మన్నలను కూడా అందుకుంది. ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిణామాల దురుష్టియ పార్టీ మారాలని ఆమె నిర్ణయించుకున్నట్లు తెలుస్తుంది. ఈ మేరకు ఆమె హైదరాబాదులో బిజెపి కాంగ్రెస్ పార్టీల అధిష్టానంతో మంతనాలు జరుపుతున్నట్లు కూడా ఇక్కడ జోరుగాప్రచారం జరుగుతుంది. నిరంతరం ప్రజల మధ్య ఉండే పార్వతి విజయ నిర్ణయమే తమకు శిరోధార్యం అని ఆమె అనుచరులు కూడా పేర్కొంటున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా త్వరలోనే ఆమె బిజెపిలో పార్టీ తీర్థం పుచ్చుకోనున్నట్లు తెలుస్తుంది.

## తెలంగాణ సాయుధ పోరాట వీరనారి ఐలమ్మ కు విప్లవ జోహార్లు



**వికారాబాద్ జిల్లా .పరిగి. సెప్టెంబర్ 10.( మన వార్త ప్రతినిధి ) :**తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చిట్యాల ఐలమ్మ 39వ వర్ధంతి పరిగి పట్టణంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి సిపిఎం ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటయ్య మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో భూమికోసం, భుక్తి కోసం ,వెట్టిచాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం లో నైజాం రజాకార్లకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ అండతో చిట్యాల ఐలమ్మ తన భూమిని కాపాడుకోవడం కోసం నిజాం రజాకార్ల కు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం పిలుపుమేరకు ఎర్ర జెండా చేతబట్టి పాలకుర్తి గ్రామంలో చుట్టుపక్కల ప్రజలను చైతన్యపరిచి నైజం అరాచకాలను, తిప్పుకొట్టడానికి ధైర్యంతో ముందుకెళ్లిన వీరనారి చిట్యాల ఐలమ్మ స్ఫూర్తి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక,సామాజిక వర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఐలమ్మ స్ఫూర్తితో ప్రజలను ఐక్యం చేసి పోరాటం చేయడమే, వీరనారి ఐలమ్మకు నిజమైన ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బుస్స చంద్రయ్య ఎండీ. హబీబ్,సత్యయ్య,యాదయ్య,రఘురాం,ప్రభు, వెంకటయ్య పాల్గొన్నారు

## ఘనంగా వినాయక పూజ కార్యక్రమం



**కుత్బుల్లాపూర్,సెప్టెంబర్,10,(మన వార్త)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 10వ డివిజన్ శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యం లో నాల్గవ రోజు ఘనంగా వినాయక పూజ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లో స్థానిక కాంగ్రెస్ నాయకులు బైండ్ల సతీష్ కుమార్ మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు మరియు కమిటీసభ్యులుగిరి,శివ,శంకర్,నందు,రాకేష్,శ్రీధర్,సుధీర్,మధుసూదన్, యోగేష్,సాయి,హేమంత్ తదితరులు పాల్గొన్నారు

## పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యం

### 216 రకాల మహా ప్రసాదములు



**వేములవాడ సెప్టెంబర్ 10 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** వేములవాడ పట్టణంలోని పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టాపించిన వినాయక మండపం వద్ద మంగళవారం రోజున 216 రకాల మహా ప్రసాదములు మహిళా మనలతో నివేదన చేయడం జరిగింది. మరియు ప్రతిరోజు పట్టణ ఆర్యవైశ్య మహిళలు మంగళహారతులతో వినాయక వద్దకు వచ్చిన మహిళలకు డ్రా కూపన్స్ ఇవ్వడం జరిగింది. ఇట్టి డ్రా తీసిన మహిళలకు పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గిఫ్ట్స్ ఇవ్వడం జరిగింది.ఇట్టి గిఫ్టులు సుమంగళి షాపింగ్ మాల్ వారు స్పాన్సర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు కట్కూరి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు రేణికింద అశోక్, కార్యనిర్వాహక అధ్యక్షులు కొత్త అనిల్, ప్రధాన కార్యదర్శులు నరాల శ్రీనివాస్,వెంకటేశ్వర్లు, కోశాధికారి సత్యనారాయణ, కన్వీనర్లు కటకం అశోక్, మద్ది సత్యనారాయణ, మరియు అభ్యుదయ సంఘాల అధ్యక్షులు మరియు పట్టణ ఆర్యవైశ్య సోదరీ సోదరీమణులు పాల్గొనడం జరిగింది.

## కేయూ భూములపై పారదర్శనంగా సమగ్ర విచారణ చేపట్టాలి



**–విజిలెన్స్ అధికారి రాకేష్ ని కలిసి వినతిపత్రం అందజేత**

**హన్మకొండ సెప్టెంబర్ 10(మనవార్త ప్రతినిధి కోడెపకా శ్రీకాంత్):** కాకతీయ యూనివర్సిటీకి సంబంధించిన భూములపై విచారణ జరపాలని, డబ్బాల వైపు భూములు ఆక్రమణకు గురయ్యాయని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాయకులు విజిలెన్స్ అధికారులను కలిసి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు బైరపాక ప్రశాంత్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర మాట్లాడుతూ యూనివర్సిటీ భూముల పరిరక్షణ విషయమై విజిలెన్స్ వారు చేపట్టిన విచారణను పారదర్శకంగా జరగాలని కోరారు విజిలెన్స్ పై తమకు పూర్తి నమ్మకం ఉందని, కాకతీయ యూనివర్సిటీకి సంబంధించిన పలివెల్పుల, లష్కర్ సింగారం సంబంధించిన భూముల సర్వే తో పాటు యూనివర్సిటీకి చెందిన అన్ని సర్వేనెంబర్ చేపట్టాలని బీపీఈడీ హాస్టల్, డబ్బాల వైపు ఉన్న యూనివర్సిటీ భూమి ఆక్రమణకు గురైందని, కబ్జాకు గురైన భూముల్లో అనేక అక్రమ నిర్మాణాలు ఏర్పాడ్డాయని.. ఆయా కబ్జా, అక్రమ నిర్మాణాలు, భూ ఆక్రమణలపై ఎటువంటి రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా విచారణ చేపట్టాలని కోరారు, వెంటనే అక్కడ సర్వే చేపట్టాలని, నగరంలో అత్యధికంగా విలువతో ఉన్న భూముల పైన కేయూ భూముల అని, ఎంతటి వారైనా ఉపేక్షిత రాదు అని, యూనివర్సిటీ అధికారుల నిర్లక్ష్యం తోనే కబ్జాలకు జరుగుతున్నాయని, గతంలో కేయూ భూముల పరిరక్షణ కోసం డా. నాగేందర్ బాబు ఆధ్వర్యంలో ఒక కమిటీ ఏర్పడి.